**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.18.09.2018.**

# ర్యాగింగ్ నిరోధంపై విద్యార్థులకు అవగాహనా సదస్సు

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న ఇంజనీరింగ్, వైద్య మరియు పాలిటెక్నిక్ తదితర కళాశాలల్లో ర్యాగింగ్‌ను నిరోధించే చర్యల్లో భాగంగా ది.18.09.2018న ఆత్కూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని, చినవుటుపల్లి, పిన్నమనేని సిద్ధార్ధ వైద్య కళాశాలలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో ర్యాగింగ్ నిరోధక చట్టంపై పోలీస్ శాఖ తరపున అవగాహనా సదస్సు నిర్వహించడమైనది.

ఈ సందర్భంగా విజయవాడ లా అండ్ ఆర్డర్-1 డిసిపి శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, ఈస్ట్‌జోన్ ఏసిపి శ్రీ విజయభాస్కర్, గన్నవరం ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ కుమార్, ఆత్కూరు ఎస్.ఐ శ్రీ జె.వెంకట రమణ హాజరై అవగాహనా సదస్సును నిర్వహించగా.... క్రొత్తగా కళాశాల్లో చేరే నూతన విద్యార్థులను సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో చేసే వికృత చర్యల కారణంగా విద్యార్థుల భవిష్యత్తు పాడవటమే కాకుండా శాంతి భద్రతల సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు. కష్టపడి చదివి ఉన్నతమైన స్థానాలను సంపాదించాల్సిన యువత అందుకు విరుద్ధంగా ప్రవర్తించి తల్లి దండ్రులను బాధలకు గురిచేయడం శ్రేయస్కరం కాదని హితవుపలికారు. సమాజాన్ని మార్చే శక్తి యువతకు ఉందని, ర్యాగింగ్‌కు పాల్పడి శిక్షలు పడిన వారు భవిష్యత్తులో చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఒక విద్యార్ధిని భయపెట్టడం, నిర్బంధించడం, అసహనానికి గురిచేయడం, బెదిరించడం వంటి చర్యలను ర్యాగింగ్‌గా పరిగణించడం జరుగుతుందన్నారు. ఇటువంటి వారిపై ప్రొహిబిషన్ ఆఫ్ ర్యాగింగ్ యాక్టు ప్రకారం కేసు నమోదు చేసి జైలుశిక్ష విధిస్తారని, ర్యాగింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్‌లు, విధించే శిక్షల గురించి వివరించారు.

ర్యాగింగ్ పాల్పడే విద్యార్థుల పట్ల విద్యాసంస్థల యాజమాన్యాలు వ్యవహరించాల్సిన తీరును, తీసుకోవాల్సిన ముందస్తు చర్యలను గురించి వివరిస్తూ ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులను వెంటనే ఆయా విద్యా సంస్థల నుండి సస్పెండ్ చేయాలని, అలా కాకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తే ర్యాగింగ్ చట్టం ప్రకారం బాధితుడు శిక్ష అనుభవించడంతో పాటు ఆయా విద్యా సంస్థలను కూడా బాధ్యులను చేసి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నాయన్నారు.

నూతనముగా కళాశాలలు తరగతులు ప్రారంభం సందర్భంగా, విద్యార్థులకు ర్యాగింగ్ దాని వల్ల జరిలే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు ఈ రోజు ర్యాగింగ్ భూతాన్న అంతమొందించి ఒక సహృద్భవ వాతావరణాన్ని కళాశాలలో కల్పించాలని ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన విద్యాసంస్థల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులకు తెలియజేయడమైనది.

నగరంలో ఎవరైనా ర్యాగింగ్‌కు గురైతే ధైర్యంగా పోలీస్ కంట్రోల్ రూం :2579999, 2576956 గాని, డయల్ 100కు గాని, 4ఉనీ లయన్ యాప్ ద్వారా గాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నంబరు 7328909090, చేరువ నేర నియంత్రణ అవగాహన రథం మరియు మహిళారక్షక్‌కు గాని సమాచారం అందిస్తే నిందితులను ఉపేక్షించకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకాడేది లేదని ఈ సందర్భంగా వారికి తెలియజేశారు.

అలాగే విద్యార్థులకు ర్యాగింగ్‌తో పాటుగా చిన్నపిల్లలను ఏడిపించడం, బ్యాక్ సంబదించిన ఓ.టి.పిని గుర్తు తెలియని వ్యక్తులకు చెప్పరాదని, ఎల్.హెచ్.యమ్.ఎస్ గురించి విద్యార్థులకు తెలపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో విజయవాడ లా అండ్ ఆర్డర్-1 డిసిపి శ్రీ గజరావు భూపాల్ ఐపిఎస్, ఈస్ట్‌జోన్ ఏసిపి శ్రీ విజయభాస్కర్, గన్నవరం ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ కుమార్, ఆత్కూరు ఎస్.ఐ శ్రీ జె.వెంకట రమణ మరియు కళాశాల డైరెక్టర్, విద్యార్థినీ విద్యార్థులు, కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

-- xx --